రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 301 బుధవారం 19-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## మావోయిస్టు కీలక నేత

# హిడ్మా మృతి...

- నిర్ధారించిన పోలీసులు
- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి



మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మా ఏపీలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ ల మరణించడం తెలిసిందే. ఇటీవల హిడ్మాను లొంగిపోవాలని కోరుతూ ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ ముఖ్యమంత్రి విజయ్ శర్మ స్వయంగా ఆయన తల్లితో కలిసి భోజనం చేసిన సరిగ్గా 8 రోజులకే, భద్రతా బలగాల చేతిలో హిడ్మా హతమయ్యాడు. మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి ఎదురుదెబ్బ.ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, సెంట్రల్ కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, అతని భార్య రాజే, నలుగురు గన్‌మన్‌లు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు.

2

## తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో

# మానుకోట మైలురాయి

-డిసెంబర్ 3 జరిగే శ్రీకాంతాచారి వర్ధంతిలో ఉద్యమకారులు అశేషంగా పాల్గొని జయప్రదం చేయాలి..

-ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకొనుటకై టి యు జె ఎ సి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కళాకారులు ఏకం కావాలి

- టి యు జెఎసి చైర్మన్ సుల్తానా యాదగిరి




4




## బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ రూపించుకోవాల్సిందే

బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) వెంటనే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ జరుగుతున్న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం దిల్లీలో ఖర్గే భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలు/యూటీల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంఛార్జులు, ఏఐసీసీ కార్యదర్శులు, సీఎల్పీ నేతలు పాల్గొన్నారు. ఈ వివరాలతో ఎక్స్ వేదికగా ఖర్గే ఓ ట్వీట్ చేశారు.'ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది'
'12 రాష్ట్రాలు/యూటీలలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మేం పార్టీపరంగా సమీక్ష నిర్వహించాం. ఓటర్ల జాబితా సమగ్రత దెబ్బతినకుండా చూడటానికి మేం కట్టుబడి ఉంటాం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. ప్రజాస్వామిక సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం సన్నగిల్లుతున్న వేళ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ నిర్వహిస్తున్న తీరు చాలా బాధ కలిగించేలా ఉంది. ఈ తరుణంలో

మిగతా 2లో

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు - పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 రద్దు



**హైదరాబాద్ :** 2015-16 గ్రూప్-2ను రద్దు చేస్తూ మంగళవారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని

మిగతా 2లో




2లో

## అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి


- మావోయిస్టులకు బండి సంజయ్
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటారని ఆరోపణ
- అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిరుగుతున్నారని విమర్శ

## ఢిల్లీ పేలుళ్ల కేసు.. హమాస్ తరహాలో డ్రోన్లతో రాకెట్ దాడులకు భారీ ప్లాన్!

- ఢిల్లీ పేలుడు కేసు దర్యాప్తులో కీలక పురోగతి
- కారు బాంబుకు ముందే డ్రోన్లతో రాకెట్ దాడులకు ఉగ్రవాదుల ప్లాన్
- ఇద్దరు సహచరులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ
- విఫలమవ్వడంతోనే కారు బాంబు దాడికి పాల్పడినట్లు నిర్ధారణ
- డాక్టర్లతో నడుస్తున్న 'వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్'పై దర్యాప్తు ముమ్మరం



2



## ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

- ఎన్ఐఏ అభ్యర్థన మేరకు కస్టడీకి అనుమతిచ్చిన పటియాలా హౌస్ కోర్టు
- పేలుడుకు ముందు నబీకి జసీర్ సాంకేతిక సాయం అందించినట్టు గుర్తింపు

ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజుల %చీ×ూ% కస్టడీకి అనుమతించింది. %చీ×ూ% అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్‌ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్‌ను సోమవారం శ్రీనగర్‌లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది.ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు

మిగతా 2లో

# మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి...

ఈ ఎన్‌కౌంటర్‌కు కేవలం 8 రోజుల ముందు, అంటే నవంబర్ 10న, ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మావోయిస్టుల కంచుకోట అయిన సుక్మా జిల్లాలోని పూవర్తి గ్రామానికి భారీ బందోబస్తు నడుమ వెళ్లారు. అక్కడ హిడ్మా తల్లిని కలిసి, ఆమెతో కలిసి భోజనం చేశారు. తన కుమారుడిని లొంగిపోయేలా ఒప్పించాలని ఆయన ఆమెను అభ్యర్థించారు. ఇందుకు హిడ్మా తల్లి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు నిఘా వర్గాలు హిడ్మా కదలికలపై కన్నేసి ఉంచాయి. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల నుంచి తీవ్ర ఒత్తిడి పెరగడంతో, హిడ్మాతో సహా పలువురు అగ్రనేతలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి ఇక్కడ ఉద్యమాన్ని పునరుద్ధరించాలని చూస్తున్నట్లు తమకు పక్కా సమాచారం అందిందని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. గత రెండు రోజులుగా అందిన నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామని, ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగాయని ఆయన వివరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహిస్తామని వెల్లడించారు.

మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర కాల్పుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. విశేషమేమిటంటే, నవంబర్ 30లోపు హిడ్మాను పట్టుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన గడువుకు 12 రోజుల ముందే భద్రతా బలగాలు ఈ లక్ష్యాన్ని ఛేదించాయి.మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హిడ్మా తీవ్ర గాయాలతో మరణించాడు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కీలకమైన మావోయిస్టు డాక్యుమెంట్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

ఈ పరిణామంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పందించారు. "ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతోనే ఈ ఆపరేషన్ చేపట్టాం. నక్సలిజం నిర్మూలనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది" అని ఆయన తెలిపారు.దేశవ్యాప్తంగా 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రణాళికలో భాగంగానే హిడ్మా లాంటి అగ్రనేతలే లక్ష్యంగా బలగాలు ముందుకు సాగుతున్నాయి. హిడ్మా మృతితో మావోయిస్టు అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌కు కోలుకోలేని దెబ్బ తగిలినట్లయిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ విజయంతో బలగాలు ఆ ప్రాంతంలో కూంబింగ్‌ను మరింత ముమ్మరం చేశాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. చాలాకాలంగా భద్రతా బలగాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా ఉన్న హిడ్మాను పట్టుకోవడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల అధికారులకు స్పష్టమైన డెడ్‌లైన్ విధించినట్లు సమాచారం. నవంబర్ 30లోగా హిడ్మాను పట్టుకోవడం లేదా ఎన్‌కౌంటర్ చేయాలని కేంద్ర బలగాలకు అమిత్ షా ఆదేశించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హిడ్మా లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన బలగాలు అమిత్ డెడ్‌లైన్ ఇచ్చిన 12రోజుల ముందే హిడ్మా ఎన్‌కౌంటర్ చేశాయి.

ఓ భద్రతా సమీక్షా వేశంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాయి. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా హతమయ్యాడని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం నక్సల్స్‌పై జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే వచ్చే ఏడాది మార్చి కంటే ముందుగానే దేశంలో నక్సలిజం అంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాయి. అలాగే భద్రతా దళాలు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాను మట్టుబెట్టిన తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

మావోయిస్టులకు వేరే మార్గం లేదు: బస్తర్ ఐజీ

హిడ్మా ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ పీ సుందర్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సొరంగంలో దాక్కున్నా, ఆకాశంలో దాక్కున్నా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవడం తప్ప మావోయిస్టులకు వేరే మార్గం లేదన్నారు. ఈ ఎన్ కౌంటర్ దండకారణ్య ప్రాంతం లేదా బస్తర్ కు మాత్రమే కాకుండా యావత్ దేశానికి, భద్రతా దళాలకు నిర్ణయాత్మక ప్రయోజనమని అన్నారు.

"మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారిలో ఒకరు మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు, గతంలో పీఎల్ జీఏ బెటాలియన్ కు కమాండర్ గా పనిచేసిన మద్వి హిడ్మా. ఆరు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఘటనాస్థలిలో పెద్ద మొత్తంలో ఏకే 47 గన్స్, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. మావోయిస్టులకు వేరే మార్గం లేదు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప. లేదంటే తీవ్ర పర్యవసానాలను మావోయిస్టులు చవిచూడాల్సి వస్తుంది." అని సుందర్ రాజ్ వ్యాఖ్యానించారు.

చిన్నవయసులో మావోయిస్టుగా మారిన హిడ్మా

1981లో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 17 ఏళ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన హిడ్మాకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండకారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహకర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

మోస్ట్ వాంటెడ్‌గా మారిన హిడ్మా

అడవుల్లోని కేంద్ర బలగాల క్యాంపులపై మెరుపు దాడులు నిర్వహించడంలో నిష్ణాతుడిగా పేరు పొందాడు హిడ్మా. ఈ క్రమంలోనే మిలిటరీ దాడులకు మారుపేరైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్ జీఏ)లో నంబరు 1 బెటాలియన్‌కు సారథ్యం వహిస్తున్నాడు. ప్రతి భారీ దాడిలో స్వయంగా హిడ్మానే పాల్గొంటాడు. ఈ క్రమంలో కేంద్ర బలగాలకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోయాడు. గత రెండు దశాబ్దాల్లో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో హిడ్మా ప్రమేయంతోనే చాలా దాడులు జరిగాయి. అనేక ఆపరేషన్లలో హిడ్మా స్వయంగా పాల్గొని 200 మందికి పైగా పోలీసు సిబ్బంది మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమయ్యాడని తెలుస్తోంది.

హిడ్మా జరిపిన భారీ దాడులు

2010లో ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడలో హిడ్మా జరిపిన దాడిలో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు వీర మరణం పొందారు. 2013లో జైరామ్ ఘాటీలో జరిపిన మెరుపుదాడిలో 27 మంది ప్రాణాలు విడిచారు. అందులో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు. 2021లో సుక్మా-బీజాపుర్‌లో జరిగిన మెరుపుదాడిలో 22 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఇలా వందలాది ప్రాణాలు తీయడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా హిడ్మా పాత్ర ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య మంగళవారం ఉదయం కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో హిడ్మా భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు - పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 రద్దు

పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది.

2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఈ ప్రక్రియను 8వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దిద్దుబాటు, వైట్‌నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ జరిపిన వాటిని మూల్యాంకనం చేయడం ద్వారా చేపట్టిన నియామకాలను రద్దు చేయాలంటూ పలువురు దాఖలు చేసిన 6 పిటిషన్లపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి ఈమేరకు తీర్పు వెలువరించారు.2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ : గ్రూప్-2 కింద 13 కేటగిరీల్లో 1,032 పోస్టుల భర్తీకి 2015 నోటిఫికేషన్ జారీ కాగా 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ అయింది. 2016 నవంబరు 11, 13 తేదీల్లో రాత పరీక్షలు జరిగాయి. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌కు, ఓఎంఆర్ షీట్లకు పొంతన కుదరకపోవడంతో ఈ సమస్య పరిష్కారానికి 2016 డిసెంబరులో కమిషన్ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ అధ్యయనం చేసి 2017 మార్చిలో నివేదిక సమర్పించింది.

ప్రశ్న పత్రంలోని బుక్‌లెట్ నంబరు, ఓఎంఆర్ నంబరు ఒకటే ఉండాలని అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు భావించడం వల్లే ఈ గందరగోళం తలెత్తిందని కమిటీ నివేదికలో పేర్కొంది. ఓఎంఆర్ షీట్ పార్ట్-ఏలోని అభ్యర్థి వ్యక్తిగత వివరాలకు సంబంధించి చిన్నచిన్న పొరపాట్లు ఉంటే మన్నించవచ్చని అయితే పార్ట్-బీలోని 150 ప్రశ్నల జవాబులకు ఏదైనా తుడిచివేత, వైట్‌నర్ వాడినట్లయితే వాటిని మూల్యాంకనం చేయరాదని కమిటీ సిఫార్సు చేసింది.పలువురు పిటిషన్ దాఖలు : ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా సింగిల్ జడ్జి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా ఇరుపక్షాల వాదనలను విని సాంకేతిక కమిటీ సిఫార్సులను సమర్థిస్తూ వాటి ప్రకారం మూల్యాంకనం చేపట్టాలంటూ 2019 జూన్ 6న తీర్పు వెలువరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు అమలు ముసుగులో ఓఎంఆర్ షీట్‌లలో వైట్‌నర్, తుడిచివేతలకు పాల్పడిన అభ్యర్థుల పత్రాలను మూల్యాంకనం చేయడం ద్వారా ఆ తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా కమిషన్ వ్యవహరించిందని పలువురు పిటిషన్‌లు దాఖలు చేశారు. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేవలం ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్-ఏ లోని తప్పులను సరిదిద్దడానికే సాంకేతిక కమిటీ, హైకోర్టు అనుమతించిందని పేర్కొంది. దీనికి విరుద్ధంగా పార్ట్-బీలో ప్రశ్నలను మూల్యాంకనం చేసే అధికారం కమిషన్‌కు లేదని ఇది పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించింది. అన్ని పేపర్లకు మూల్యాంకనాన్ని విస్తరించడం చట్టవిరుద్ధం, ఏకపక్షమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇది కమిషన్ చట్టబద్ధ అధికారాల పరిధిని దాటి వ్యవహరించడమేనని తెలిపింది.భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలి : అందువల్ల 2019 అక్టోబరు 24న విడుదల చేసిన ఎంపిక జాబితాను రద్దు చేస్తున్నామని తీర్పునిచ్చింది. హైకోర్టు, సాంకేతిక కమిటీ సిఫార్సుల మేరకు 8 వారాల్లో తిరిగి మూల్యాంకనం చేపట్టి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. అక్రమాల నివారణకు భవిష్యత్తులో ఓఎంఆర్ షీట్‌లో పేర్కొన్న సూచనలకు కట్టుబడి ఉండాలని భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలని సూచించింది.భౌతికంగా రీవాల్యుయేషన్ చేపట్టాలన్న ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసిందని టీజీపీఎస్సీ తెలిపింది. యాంత్రిక వ్యవస్థ ద్వారా జరిగిన మూల్యాంకనంలో పక్షపాతానికి, దురుద్దేశాలకు అవకాశం లేదని పేర్కొంది.

# బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ నిరూపించుకోవాల్సిందే

బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని వెంటనే నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఏ అధికార పార్టీకీ తలొగ్గకుండా, కేవలం భారత ప్రజలకు విధేయతగా ఉంటామని చేసిన రాజ్యాంగ ప్రమాణాన్ని ఈసీ గుర్తుంచుకోవాలి. ఓట్లచోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ వాడుకుంటోందని మేం బలంగా నమ్ముతున్నాం. ఒకవేళ ఇలాంటి మార్గాన్ని ఈసీ ఎంచుకొని ఉంటే, ఈ వైఫల్యం పాలనాపరమైన అంశానికి పరిమితం కాదు. ఓ తప్పుకు ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది' అని ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.'ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీలలో మా కార్యకర్తలు, బూత్ లెవల్ అధికారులు, జిల్లా/నగర/బ్లాక్ స్థాయి అధ్యక్షులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క తప్పుడు ప్రయత్నం జరిగినా, మేం తప్పకుండా వెలుగులోకి తెస్తాం. బోగస్ ఓట్ల చేరికను అడ్డుకుంటాం. వాస్తవిక ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోకుండా చూస్తాం. ప్రజాస్వామిక సంస్థలను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే యత్నాలను కాంగ్రెస్ అడ్డుకొని తీరుతుంది' అని ఖర్గే స్పష్టం చేశారు.

ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి ఘోర పరాజయం ఎదురైంది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో 202 స్థానాలు ఎన్‌డీఏ కూటమి ఖాతాలోకి వెళ్లాయి. మహాగఠ్‌బంధన్ కూటమికి 35 సీట్లే వచ్చాయి. ఈ కూటమిలోని ఆర్‌జేడీకి 25 స్థానాలు, కాంగ్రెస్‌కు 6 స్థానాలు దక్కాయి. నవంబరు 14న ఈ ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బిహార్ ఎన్నికల ఫలితం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. దీనిపై ఇండియా కూటమి లోతుగా సమీక్షిస్తుందని ఆయన వెల్లడించారు. పెద్దఎత్తున ఓట్లచోరీ జరగబట్టే బిహార్‌లో ఇలాంటి ఫలితం వచ్చిందని, దీనికి మాస్టర్ మైండ్‌లుగా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి, ఈసీ ఉన్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీల జాబితాలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ ఉన్నాయి. వీటిలో నవంబరు 4న మొదలైన రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ, డిసెంబరు 4 వరకు కొనసాగనుంది. ఈ రాష్ట్రాల్లోని 51 కోట్ల మంది ఓటర్లకుగానూ 50.99 కోట్ల మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌లను పంపిణీ చేశామని సోమవారమే ఈసీ వెల్లడించింది. ఈ ప్రక్రియ జరుగుతున్న తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 2026 సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అసోంలోనూ వచ్చే ఏడాదే ఎలక్షన్స్ జరగబోతున్నాయి. అందుకే ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ఫోకస్ చేస్తోంది. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎక్కడికక్కడ పర్యవేక్షించేలా పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది.

# అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి: మావోయిస్టులకు బండి సంజయ్

మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు.అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

## దేశానికి పెద్దన్నగా నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి: రేవంత్ రెడ్డి

ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు.జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

## ఎర్రకోట బాంబు పేలుడు సహకుట్రదారు జసీర్‌కు 10 రోజుల 'ఎన్ఐఏ' కస్టడీ

ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్‌ను దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజుల %చీ×ూ% కస్టడీకి అనుమతించింది. %చీ×ూ% అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్‌ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్‌ను సోమవారం శ్రీనగర్‌లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది.ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్‌లో కుల్గాంలో ఉగ్ర నెట్‌వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్‌లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్‌గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ వివరించాడు. అయితే వివిధ కారణాలతో జాసిర్ వెనక్కి తగ్గడంతో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు.

మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీకి 10 రోజుల కస్టడీ

అంతకుముందు సోమవారం ఈ కేసులో మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీని కూడా 10 రోజుల %చీ×ూ% కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ప్రధాన నిందితుడు నబీకి ఆశ్రయం కల్పించడంతో పాటు, లాజిస్టిక్ సపోర్ట్ అందించినట్టు కోర్టుకు %చీ×ూ% తెలిపింది. డాక్టర్ ఉమర్ నబీతో చిట్టచివరిగా మాట్లాడిన వ్యక్తిగా భావిస్తున్న అమీర్ రషీద్‌ను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య దిల్లీ ప్రధాన జిల్లా-సెషన్స్ న్యాయస్థానంలో సోమవారం హాజరుపరిచారు. నిందితుడిని పదిరోజుల విచారణ నిమిత్తం అప్పగించాలని %చీ×ూ% కోరగా న్యాయమూర్తి అంగీకరించారు. ఆత్మాహుతి బాంబర్‌గా మారిన నబీతో కలిసి అతడు కుట్ర చేసినట్లు ఆరోపిస్తూ ఎన్ఐఏ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. అలీని కశ్మీర్‌కు తీసుకువెళ్లి లోతుగా ప్రశ్నిస్తామని అధికారులు తెలిపారు. నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.

జసిర్ తండ్రి నిప్పంటించుకుని ఆత్మహత్య!

మరోవైపు ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు జసిర్‌తోపాటు అతడి తండ్రి, డ్రైఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ వనీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆయనను విచారించిన అనంతరం వదిలిపెట్టారు. అయితే, ఆదివారం ఆయన తనకు తాను నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## ఢిల్లీ పేలుళ్ల కేసు.. హమాస్ తరహాలో డ్రోన్లతో రాకెట్ దాడులకు భారీ ప్లాన్!

ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. గత 48 గంటల్లో ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేయడంతో ఈ కేసుకు సంబంధించి ఓ భారీ ఉగ్ర కుట్ర బట్టబయలైంది. ఉగ్రవాదులు తొలుత కారు బాంబుతో కాకుండా, డ్రోన్ల సాయంతో రాకెట్ బాంబు దాడులు చేయాలని ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి.హమాస్, ఐసిస్ వంటి ఉగ్రవాద సంస్థల తరహాలో డ్రోన్ టెక్నాలజీని మార్పులు చేసి, వాటి ద్వారా రాకెట్ బాంబులను ప్రయోగించి భారీ విధ్వంసం సృష్టించాలని నిందితులు ప్లాన్ చేశారు. ఈ కుట్ర అమలు కోసం పలువురు టెక్నికల్ నిపుణులను కూడా సంప్రదించినట్లు దర్యాప్తులో తేలింది. అయితే ఈ రాకెట్, డ్రోన్ దాడుల ప్రణాళిక విఫలమవడంతో, వారు కారు బాంబు దాడికి పాల్పడినట్లు అధికారులు నిర్ధారించారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడైన డాక్టర్ ఉమర్ ఉన్ నబీకి సహకరించిన ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. వీరిలో ఒకడైన జమ్మూకశ్మీర్‌కు చెందిన జసీర్ బిలాల్ వనీ అలియాస్ డానిస్‌ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఇతడు డ్రోన్ల మార్పు, రాకెట్ బాంబుల తయారీకి టెక్నికల్ సపోర్ట్ అందించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన వనీని.. ఉమర్ తీవ్రంగా ప్రభావితం చేసి ఆత్మాహుతి దాడికి సిద్ధం చేసినట్లు తెలిసింది. కారు బాంబు కోసం వాహనాన్ని సమకూర్చిన అమీర్ అనే మరో వ్యక్తిని కూడా అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ కారు బాంబు పేలుడులో 14 మంది మరణించగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఆత్మాహుతి దాడికి పాల్పడింది అల్ ఫలా యూనివర్సిటీకి



చెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీగా గుర్తించారు. ఈ 'వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్'లో భాగమైన మరికొందరు డాక్టర్లను, నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేయగా.. కశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో సోదాలు కొనసాగుతున్నాయి.

## ప్రధాని మోదీపై శశిథరూర్ మరోసారి ప్రశంసలు- ఏ పార్టీలో ఉన్నావంటూ కాంగ్రెస్ నేతల ఫైర్

## ప్రధాని మోదీని మరోసారి ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్- కాంగ్రెస్ నేతల ఫైర్

ప్రధాని మోదీ ప్రభుత్వానికి అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తాజాగా మరోసారి ప్రధానిని ప్రశంసించారు. సోమవారం దిల్లీలో ప్రధాని మోదీ హాజరైన ఓ ప్రైవేటు కార్యక్రమంలో శశిథరూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించగా అందులోని కొన్నింటిని ఎక్స్ వేదికగా శశిథరూర్ ప్రస్తావించారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్‌లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో ప్రధాని మోదీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు.

ప్రజల సమస్యలపై ఎప్పుడూ ఎమోషనల్ మోడ్‌లో ఉంటానన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. విద్యపై వలసవాదం ప్రభావం గురించి ప్రధాని మోదీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్న ఆయన ప్రధాని మోదీకి సంబంధించిన ఫొటోలను సైతం షేర్ చేశారు. థరూర్ చేసిన పోస్టుపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అసలు థరూర్ ఏ పార్టీలో కొనసాగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.థరూర్ ప్రధానిని ప్రశంసించడం ఇది మొదటిసారి కాదు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు ప్రధానిని

దిన పత్రిక
తొలి సమయం
బుధవారం19 నవంబర్ 2025

## కంబాలపూర్ లో ikp ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘరెడ్డి



తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 18 ఈరోజు శ్రీరంగపురం మండలం కంబాలపురం గ్రామంలో తూడి.మేగా రెడ్డి, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, యుగేందర్ రెడ్డి, శ్రీరంగాపురం మండల ఇన్చార్జ్ రాజశేఖర్ రెడ్డి, కంబాల పురం గ్రామం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, నీరడీ ఆనంద్ సాగర్, మల్లేష్ యాదవ్, కృష్ణయ్య నాయుడు, బోయకొండయ్య, శాంతయ్య, ఈశ్వర్, నాగేష్, అశోక్, ప్రతాప్ రెడ్డి, మహిళా సంఘం సభ్యులు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేగా రెడ్డి విచ్చేసి ఐకెపి సెంటర్ ప్రారంభం చేసి రిబ్బన్ కటింగ్ చేసి పూజ చేసి రైతులకు మంచి జరగాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని మద్దతు ధర మరియు బోనస్లు కూడా సకాలంలో రైతు భరోసా కూడా ఇవ్వడం జరుగుతుందని మెగా రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



తొలి సమయం రాయపర్తి నవంబర్ 18రాయపర్తి మండలంలోని రాయపర్తి గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు మచ్చ అశోక్, గ్రామ మహిళ ఆకారపు కమలమ్మ, బండారి రమ కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు.. ప్రతి కుటుంబాన్ని వేర్వేరుగా సందర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.మండల నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## దంతాలపల్లి మండలంలో మానవతా హస్తం పేద కుటుంబాలకు చేయూత



తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 18: దంతాలపల్లి మండలం నిదాన పురం గ్రామ శివారులోని గ్రామాల్లో చనిపోయిన పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేస్తూ,పేదల మనసులు గెలుచుకున్న దుండి సోదరులు.దంతాలపల్లి మండలం పరిధిలోని నిదానపురం గ్రామంలో మానవతా విలువలను సజీవంగా నిలబెట్టిన వారు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు దుండి సైదులు. తమ తండ్రి కీ.శే. దుండి వీరస్వామి జ్ఞాపకార్థంగా ఈ ఇద్దరు సోదరులు ప్రతి ఏడాది చనిపోయిన పేద కుటుంబాలకు చేయూతగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల పరమపదించిన కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన బత్తిని ఉప్పలయ్య తండ్రి పేరు వెంకటయ్య ముదిరాజు కుటుంబానికి క్వింటా సన్నబియ్యం వారి కుమారుడైనటువంటి బత్తిని యాకస్వామి మరియు మృతుని భార్య శైలజ కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యాన్ని కల్పించారు.ఇప్పటివరకు తమ తండ్రి పేరుమీద 585 మందికి పైగా ఆర్థిక సహాయం, బియ్యం మరియు అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం ద్వారా గ్రామస్థుల ప్రశంసలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం తరపున మోర వెంకటయ్య మరియు పోల్ దాస్ యాకన్న బత్తిని యాకన్నబత్తిని రాములు మోర ఉపేందర్ మోర సమ్మయ్య మోర సోమేష్ గుంటక ఉమేష్ మోర మంగమ్మ మోర దుర్గ తదితరులు పాల్గొన్నారు. మా జీవితాంతం పేద కుటుంబాలకు తోడుగా ఉండడం మా ధర్మం అని దుండి సోదరులు తెలిపారు. సామాజిక సేవలో వీరి సేవా పథం దంతాలపల్లి మండలంలో మహబూబాబాద్ జిల్లా లో ఆదర్శంగా నిలుస్తోంది.

## ఇల్లందు భారత రాష్ట్ర సమితిలో కొనసాగుతున్న విభేదాలు



తొలిసమయం, ఇల్లందునవంబర్, 18.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు భారత రాష్ట్ర సమితిలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ వర్గీయుల మధ్య ఇల్లందు పట్టణ అధ్యక్షుడు ఎన్నిక ప్రకటన విభేదాలకు తావు ఇచ్చింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పట్టణానికి చెందిన జబ్బర్ ను ప్రకటించగా.. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మరో నాయకుడిని ప్రకటించడంతో సందిగ్ధం కొనసాగుతూ వస్తుండగా తాజాగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో విభేదాలు సమస్య పోవాలని సమన్వయ సమావేశం నిర్వహించి జిల్లా అధ్యక్షుడు నిర్ణయమే ఫైనల్ అంటూ జబ్బర్ ను పట్టణ అధ్యక్షుడిగా ఖరారు చేశారు. కాగా మంగళవారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సమావేశం ఏర్పాటు చేయగా అక్కడికి దిండిగల రాజేందర్ తన వర్గీయులతో చేరుకొని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తో మాట్లాడి అక్కడ నుంచి వెళ్లిపోయారు. పట్టణ అధ్యక్షుడిగా జబ్బర్ పేరు ప్రకటనకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సుముఖత చూపకపోవడంతో సమావేశంలో రాజేందర్ వర్గీయులు పాల్గొనలేదని తెలుస్తుంది.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మానుకోట మైలురాయి

**-డిసెంబర్ 3 జరిగే శ్రీకాంతాచారి వర్ధంతిలో ఉద్యమకారులు అశేషంగా పాల్గొని జయప్రదం చేయాలి..**

**- ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చుకొనుటకై టి యు జె ఎ సి ఆధ్వర్యంలో ఉద్యమకారులు కళాకారులు ఏకం కావాలి**

**టి యు జెఎసి చైర్మన్ సుల్తానా యాదగిరి**





తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 18: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మానుకోట ఉద్యమం ఒక మైలురాయిగా నిలిచిందని టి యు జేఏసీ చైర్మన్ సుల్తానా యాదగిరి అన్నారు..

స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న వంగ వెంకటరమణ స్వగృహంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనంలో సుల్తానా యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను గుర్తించడంలో గత టీఆర్ఎస్ వైఫల్యం చెందింది అన్నారు. ఆకసి తోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులుగా గద్దె దించామన్నారు తిరిగి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకొనుటకై కోదండరాం సార్ ఆధ్వర్యంలో టి యు జాక్ ఏర్పాటు చేశామన్నారు. కనుక టియు జాక్ జిల్లా కమిటీలను ఏర్పాటు చేసే నేపథ్యంలో మహబూబాబాద్ లో ఈ సమ్మేళనం ఏర్పాటుచేశామన్నారు . ఈ క్రమంలో మానుకోట జిల్లా టి యు జాక్ హడాహ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అడహాక్ కమిటీ కన్వీనర్ గా యాకాంతం ను కమిటీ సభ్యులుగా మెంగు వెంకన్న వేముల అయోధ్య రామయ్య, గుడి బోయిన వెంకటేశ్వర్లు, సామల నర్సన్న (ఉపాధ్యాయుడు )వెంకట రెడ్డి కూడిన ఆడహాక్ కమిటీ ఏర్పాటు చేశా మన్నారు టి యు జె ఎ సి ఆధ్వర్యంలో అనుముల రవీందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అన్యాయం చేసిందన్నారు. కనుక గద్దె దించడం.జరిగింది అన్నారు కళాకారుల కన్వీనర్ గా మచ్చ వీరన్న ఎన్నుకున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోత్కూరి మల్లేశం పకృద్దీన్ గాజుల యాదగిరి, కాజీపేట జయక్రిష్ణ రాజయ్య పాల్గొన్నారు, కార్య క్రమంలో కళాకారులు కొమ్ము రమ కాజీపేట జాఫర్, దంతాల నారాయణ పాషా వెంకట్రావు పాల్గొన్నారు వరంగల్ జిల్లా నాయకులు లలితక్క జాఫర్, సింగర్ లలిత రవితేజ పాల్గొన్నారు

# ఇల్లందు లైన్ బండ్ల కార్మికుల వేతనాలు పెంచాలి.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 18.ఇల్లందు నుండి వివిధ ప్రాంతాలకు బొగ్గు, మొక్కజొన్న, ధాన్యం, తదితర రవాణా చేస్తున్న మోటార్ కార్మికులకు వేతనాలు పెంచాలని, చట్టబద్ధహక్కులు కల్పించాలని తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు బాడీబండ్ల అసోసియేషన్ వారికి డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగినది వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తున్నారని తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు, తోడేటి నాగేశ్వరరావు ఎండి రాసుద్దీన్ అన్నారు.

ఈరోజు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో డి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన మోటార్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పలు అంశాలను చర్చించి ఈనెల 22 న పూర్తిస్థాయి సర్వసభ్య జనరల్ బాడీ జరిపి భవిష్యత్ కార్యకరణ, కార్యక్రమం రూపొందించుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ సమావేశంలో బ్రాంచ్ నాయకులు రాజు లోడ్, నూనె ఈశ్వరరావు, జగన్, ఉస్మాన్, ప్రసాద్, రాందాస్, కళ్యాణ్, రేస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు




**కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్, సింహాద్రి యాదవ్.**

తొలి సమయం, ఖమ్మం నవంబర్, 18. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నవీన్ యాదవ్ 42వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేయడం జరిగింది. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్లుగా జూబ్లీహిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న వాక దాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు దొంతబోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున మరియు తదితర యాదవులు పాల్గొన్నారు.



దిన పత్రిక
తొలి సమయం
బుధవారం19 నవంబర్ 2025

# అవినీతి ఆక్రమార్కుడు. సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా పాపం పండింది.

### ప్రధాన రహదారులు గుంతల మయం

### పట్టించుకోని ప్రభుత్వం

### ఎంపీడీవో ,మున్సిపల్ కార్యాలయాల ముందు నిరసన బి ఆర్ ఎస్.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 18.భద్రాద్రిజిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు భద్రాద్రి జిల్లాలో రోడ్లపై పడిన గుంటలపై గత మూడు నెలలుగా, పలు దఫాలుగా జిల్లావ్యాప్తంగా నిరసనలు,ధర్నాలు, క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేయటం సంబంధిత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే కు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల రోజు అనేక ప్రమాదలు జరుగుచునే ఉన్నాయి. కనుక జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఎం డి ఓ, మున్సిపాలిటీ ఆఫీస్ ల దగ్గర నిరసన తెలియజేస్తూ, వినతి పత్రాలు అందజేసే కార్యక్రమానికి పిలుపును ఇవ్వటం జరిగింది.దానిలో భాగంగానే
( 19.11.2025 న) ఉదయం 10.గ లకు ఇల్లందులో జరిగే కార్యక్రమానికి ఇల్లందు పట్టణ మరియు మండల నాయకులు బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు అందరు జగదాంబ సెంటర్ లోని తెలంగాణా తల్లి వద్దకు రాగలరని మనవి.

## ఇకపై వాట్సాప్‌లోనే మీ'సేవ'లు - ఈ నంబర్ మీ ఫోన్‌లో ఉంటే చాలు!

విద్యార్థులు, పౌరులు, రైతులు ఎవరైనా సరే ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే దగ్గరలోని మీ సేవ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సిందే. ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీ సేవ కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఆ తర్వాత ఆధునిక పద్ధతులు అందుబాటులోకి రావడంతో కొన్ని సేవలకు 'మీసేవ' కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంట్లోనే ఉంటూ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా సులభంగా పలు దరఖాస్తులు చేసుకునేవారు.

ఇప్పుడు ఆ పద్ధతి మారి కాస్త ముందుకు అడుగేసి మీ సేవలోని అందుబాటులో ఉన్న సగానికి పైగా సేవలను వాట్సాప్‌లోనే పొందవచ్చు. కాళ్లు అరిగిపోయేలా, ఎండలో ఎక్కడికి వెళ్లకుండా స్మార్ట్‌ఫోన్ ద్వారానే వాట్సాప్‌లో జస్ట్ క్లిక్స్‌తోనే పూర్తి సమాచారాన్ని, పత్రాలను పొందవచ్చు. ఇది ప్రజలకు ఎంతో మేలు చేసేదిగా ఉంటుంది. ఈ వాట్సాప్ మీసేవ సేవలను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు.

మీసేవ సర్వీసెస్ ఆన్ వాట్సప్ : ప్రజలే కేంద్రంగా వారి సౌలభ్యమే లక్ష్యంగా పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన మెరుగైన పరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మెటా, మీసేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన మీసేవ సర్వీసెస్ ఆన్ వాట్సప్‌ను మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికత సాయంతో పౌరసేవలను వారి ముంగిటకే చేరుస్తూ తెలంగాణ గుడ్ గవర్నెన్స్ వైపు అడుగులు వేస్తోంది.

ఈ సేవలు ప్రస్తుతం ఆంగ్లంలో మాత్రమే : మీసేవ ద్వారా అందించే 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580 కి పైగా పౌర సేవలను తాజాగా వాట్సప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. ప్రస్తుతం ఈ సేవలు ఆంగ్లంలో అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే తెలుగు, ఉర్దూ భాషల్లోనూ తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకూ సేవలకు విస్తరిస్తాం.

వాయిస్ కమాండ్‌తోనే కావాల్సిన సేవలు : దీనిలో టైప్ చేయాల్సిన అవసరం లేకుండా వాయిస్ కమాండ్‌తోనే కావాల్సిన సేవలు పొందొచ్చు. ప్రజలు 8096958096 నంబరును మొబైల్‌లో సేవ్ చేసుకుని వాట్సప్ ద్వారా మీసేవ సేవలన్నీ పొందొచ్చు అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నంబర్‌కు %ఎఱ% అని మెసేజ్ చేస్తే మనకు మీ సేవ పోర్టల్ కనిపించే సేవలు అన్నీ కనిపిస్తాయి. అక్కడ మనకు కావాల్సిన సేవలపై క్లిక్ చేస్తే కావాల్సిన పత్రాలు, సరైన సమాచారం అందుతుంది. రాష్ట్రంలో ఏటా 10 లక్షల మంది యువతీయువకులను ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.

ఇకపై 24 గంటలు అందుబాటులో : ఐటీఈఅండ్‌సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వాట్సప్‌లో మీసేవ 24 గంటలూ అందుబాటులో ఉంచుతామన్నారు. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ నటాషా జోగ్, మీసేవ కమిషనర్ రవి కిరణ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన మాట్లాడారు. మీసేవ కేంద్రాలను నిర్వహిస్తూ మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మంత్రి చేతుల మీదుగా సాయం అందించారు.

### ఆ తీర్పు బాధితులకు చాలా కీలకం'- మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షపై యూఎన్

మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆరోపణలపై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధించడంపై ఐక్యరాజ్యసమితి (యూఎన్) స్పందించింది. ఈ తీర్పు బాధితులకు చాలా కీలకమని పేర్కొంది. అయితే షేక్ హసీనాకు మరణశిక్ష విధించడంపై విచారం వ్యక్తం చేసింది. మరోవైపు, షేక్ హసీనా ప్రకటనల గురించి బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దేశ మీడియాకు కీలక సూచనలు చేసింది.ఎటువంటి పరిస్థితులలోనూ మరణశిక్ష విధించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని యూఎన్ చీఫ్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ తెలిపారు. ఇదే వైఖరిని యూఎన్ చీఫ్ అంటోనియో గుటెర్రస్ సైతం వ్యక్తం చేశారని తెలిపారు. "సాధారణ వ్యక్తులైనా, నాయకత్వ స్థానాల్లో ఉన్నవారైనా అంతర్జాతీయ ప్రమాణాలకు జవాబుదారీగా ఉండాలి. ఎందులోనైనా జవాబుదారీతనం చాలా కీలకం. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా కేసులో తీర్పు తర్వాత అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉండాలి. అందరూ సంయమనం పాటించాలి" అని యూఎన్ చీఫ్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు.
మరోవైపు, బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా మరణ శిక్ష విధించడంపై తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. ఇది చాలా తీవ్రమైన పరిణామమని అభిప్రాయపడ్డారు. తాను దేశవిదేశాల్లో ఎక్కడైనా మరణిశిక్ష విధించడాన్ని సమర్థించనని అన్నారు. "మరొక దేశ న్యాయవ్యవస్థ తాలుక అంతర్గత విషయాలపై నేను వ్యాఖ్యానించడం సముచితం కాదు. అయితే షేక్ హసీనాకు మరణిశిక్ష విధించడం తీవ్ర పరిణామం" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.తనకు మరణ శిక్ష విధించడాన్ని ఖండిస్తూ షేక్ హసీనా విడుదల చేసిన ప్రకటనను ప్రచురించవద్దని మీడియాను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం హెచ్చరించింది. దోషిగా తేలి, పరారీలో ఉన్న మాజీ ప్రధాని షేక్ హసీనా జారీ చేసిన ప్రకటనలను నివేదించకుండా ఉండాలని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, ఆన్‌లైన్ మీడియా సంస్థలకు సూచించింది. హసీనా ప్రకటనలలో హింస, నేర కార్యకలాపాలను ప్రేరేపించి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ఆదేశాలు ఉండవచ్చని నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ (%చీజుూా%) ఓ పత్రికా ప్రకటన రిలీజ్ చేసింది.





**ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం.. యాకుబ్ పాషా.**

**ఏసీబీకి చిక్కిన సివిల్ సప్లై శాఖలోని అవినీతి తిమింగలం.**

**సివిల్ సప్లై అధికారితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి దిగుతున్న ఏసీబీ అధికారులు.**

**ఓ రేషన్ షాపును తనిఖీ చేసి రైస్ షార్ట్ ఏజ్ ఉన్నదని కేసులు పెడతానని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా.**

**రేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారా డీలర్ ను 30 వేల రూపాయలు ఇవ్వాలని ఒత్తిడి చేయించిన యాకూబ్ పాషా.**

**సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా ఒత్తిడిని తట్టుకోలేక ఏసీబీ ని ఆశ్రయించిన డీలర్.**

**సివిల్ సప్లై అధికారి పాషా ఏర్పాటు చేసుకున్న మధ్యవర్తికి రూపాయలు డీలర్ ఇస్తుండగా పథకం ప్రకారం పట్టుకున్న ఏసీబీ అధికారులు.**

**2011లో ఖమ్మం జిల్లా కొనిజర్ల లో ఏసీబీ ట్రాప్ కు శిక్ష అనుభవించిన యాకూబ్ పాషా.**

**2014లో రేషన్ తరలిస్తూ సస్పెండ్ అయినా అవినీతి అక్రమాల విక్రమార్కుడు యాకూబ్ పాషా.**

తొలి సమయం, ఇల్లందునవంబర్, 18.-ఇల్లందు, టేకులపల్లి మండలాల సివిల్ సప్లై అధికారిగా, ఉంటూ, గుండాల, ఆళ్లపల్లి మండలాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ వసూల్ రాజాగా మారి.. రెండవ సారి ఇల్లందులో ఏసీబీకి చిక్కిన యాకూబ్ పాషా.రెండుసార్లు ఏసీబీకి చిక్కి, ఒకసారి సస్పెండ్ అయిన తన తీరు మార్చుకొని యాకూబ్ పాషా...ఉద్యోగం ఇల్లందులో... ఉండేది హైదరాబాదులో.రేషన్ డీలర్ల ను బెదిరిస్తూ.., వేధిస్తూ.. నెలవారిగా డబ్బులు వసూలు చేసేందుకు విధుల నిర్వహణ పేరుతో ఇల్లందుకు రాక.లంచాల చెంచాగా మారి. లంచాలు ఇవ్వని డీలర్ల ను ముప్పు తిప్పలు పెట్టిన సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాష.ముడుపులు ముడితే నామమాత్రపు కేసులు. నామమాత్రపు తనిఖీలు.
అక్రమ సంపాదన ధ్యేయంగ నామ మాత్రపు విధులు నిర్వహిస్తూ సివిల్ సప్లై అధికారి అడ్డంగా దొరికిపోయిన పాషా.ఈ సంఘటన ఇల్లందులో చోటు చేసుకుంది. సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా అవినీతి అక్రమాలపై ప్రత్యేక కథనం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు. ప్రభుత్వ ఉద్యోగులుగా తమ విధులను సక్రమంగా నిర్వహించాల్సిన అధికారులు లంచాల అక్రమార్కులు గా మారిపోతున్నారు. లక్షల రూపాయలు వేతనాలు పొందుతూ అది చాలదని అక్రమార్జనకు ఓడి కడుతూ కోట్లకు పరిగెత్తుతున్నారు. పై అధికారులను మచ్చిక చేసుకుని దొరలాగా తిరిగినప్పటికీ అప్పుడప్పుడు దొరికిపోయి దొంగలవుతున్నారు. ఇందుకు ఇల్లందు, టేకులపల్లి మండలాలలో సివిల్ సప్లై అధికారిగా గా విధులు నిర్వహిస్తూ,ఓ డీలర్ వద్దనుండి మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన యాకూబ్ పాషాను ఉదాహరణగా తీసుకోవచ్చు.

ఇల్లందులో మధ్యవర్తి ద్వారా రేషన్ డీలర్ నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ సివిల్ సప్లై అధికారి తో పాటు మరో ఇద్దరు ఏసీబీకి చిక్కారు. ఇల్లందు, టేకులపల్లి మండలాల సివిల్ సప్లై అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డిటి యాకూబ్ పాషా ఇల్లందులోని ఓచౌక దుకాణ డీలర్ ను 30 వేల రూపాయలు డిమాండ్ చేసి గత కొన్ని రోజులుగా మధ్యవర్తుల ద్వారా ఒత్తిడి తీసుకొస్తూ ఇబ్బందిలకు గురిచేశాడు. డిటి యాకూబ్ పాషా ఇల్లందు మండల రేషన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీస్ ను మధ్యవర్తి గా నియమించుకొని డబ్బులు వసూలు చేసేటువంటి ప్రక్రియ ప్రారంభిస్తున్నాడు.. ఇదే క్రమంలో యాకూబ్ పాషా ఆదేశాల మేరకు సివిల్ సప్లై టెక్నీషియన్ అసిస్టెంట్ విజయ్. రీసెంట్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు శబరిస్ తోటి డీలర్ ను డబ్బుల కోసం గత కొన్ని రోజులుగా ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బాధిత డీలర్ ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి శబరిస్కు డీలర్ డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు. దీంతో సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషతోపాటు శబరిస్ను, టెక్నీషి అసిస్టెంట్ విజయం లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.
సివిల్ సప్లై అధికారి యాకుబ్ పాషా 2011లొ ఖమ్మం జిల్లా, కొనిజర్లలో ఏసీబీకి చిక్కాడు. 2014 లో అవినీతికి పాల్పడినందున సస్పెండ్ అయ్యాడు. అయినా ఆయన తీరులో మార్పు లేదు. యాకూబ్ పాషా తను ఉండేది హైదరాబాదులో... విధులు నిర్వహించేది మాత్రం ఇల్లందులో... అత్తగారింటికి వచ్చినట్టు, అప్పుడప్పుడు విధుల నిర్వహణ పేరుతో ఇల్లందుకు వచ్చి వెళ్తాడు. డీలర్ల నుండి డబ్బులు వసూలు చేసేందుకే హైదరాబాదు నుండి ఇల్లందుకు వస్తాడని ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్చనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నాడు. తనను ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతో ఉన్నాడు. తనకు రాజకీయ నాయకుల అండ ఉన్నదని చెప్పుకుంటూ అప్పుడప్పుడు విధులకు హాజరవుతున్నా.. . విధి నిర్వహణలో నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నా. బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నా యాకూబ్ పాషాను పట్టించుకునే నాధుడే లేడు. ఫలితంగా నేనే రాజును.. నేనే మంత్రిని చందంగా వ్యవహరిస్తున్నాడు. ముడుపులు తీసుకుని నామమాత్రపు తనిఖీలు చేస్తూ అవినీతికి దార్లు వేస్తున్నాడు. అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాల్సిన అధికారి తానే ఒక అవినీతిపరుడుగా మారడం గమనారహం. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని పేదలకు సక్రమంగా అందించవలసిన బాధ్యతను మరిచిపోయి వ్యవహరిస్తున్నాడు. చిన్న పొరపాటు జరిగిన రేషన్ డీలర్ల పై కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తూ డబ్బులు దండుకుంటున్నాడు. రేషన్ డీలర్లు డబ్బులు ఇస్తే మాత్రపు నామమాత్రపు కేసులతో సరిపెడుతున్నాడు.. ఎలాంటి పొరపాట్లు జరగకపోయినా ప్రతి డీలర్ నుండి నెలకు పదివేల రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. డీలర్ల చెవులు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణ ఉంది. డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో డీలర్లు ఉన్నప్పటికీ ఒత్తిడికి గురిచేసి లంచాలు పొందుతున్నాడు.

అంతేగాక అధికారి యాకుపాష పరిధిలో ఉన్నటువంటి పెట్రోల్ బంకులు, గ్యాస్, రేషన్ మిల్లులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ పట్టించుకునే పాపాన పోలేదు.
పెట్రోల్ బంకులలో నిబంధనల ప్రకారం బాత్రూములు ఉండాలి. వాహనాలకు గాలి నింపే మిషన్ లో ఉండాలి. వాటర్ సౌకర్యం ఉండాలి. అదేవిధంగా గ్యాస్ సరఫరా ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుపుతున్నారు. అధిక రేట్లకు విక్రయిస్తున్నారు.. రేషన్ మిల్లులు పొల్యూషన్ ఇతర సమస్యలు ఎదగలుగుతున్నాయి.
ఇలా సివిల్ సప్లై అధికారి పరిధిలో ఉన్నటువంటి సంస్థలపై ఇలాంటి పర్యవేక్షణ లేదు. ఆయా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇంత అవినీతికి పాల్పడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయటంలో తన పాత్రను పోషిస్తున్న యాకూబ్ పాషా ను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# సౌదీలోనే మృతుల అంత్యక్రియలు - బయలుదేరి వెళ్లిన వారి కుటుంబ సభ్యులు

ఉమ్రా యాత్రకు వెళ్లి అనుకోని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులు హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరివెళ్లారు. వీరిలో మృతుల కుటుంబసభ్యులు 35 మంది, హజ్ హౌస్ ప్రతినిధులు నలుగురు ఉన్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక మరణ ధ్రువపత్రాలు జారీ చేయనున్నారు. మృతుల అంత్యక్రియలు సౌదీలో గురువారం జరిగే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలిసింది.
సౌదీలోనే మృతుల అంత్యక్రియలు - అక్కడి బయలుదేరి వెళ్లిన కుటుంబ సభ్యులు (%జుఎ)
%35 మందిని ఎంపిక చేసి : సౌదీ అరేబియా ప్రమాద మృతుల కుటుంబ సభ్యుల్ని ఆ దేశానికి పంపించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. 45 మంది మృతుల్లో కొన్ని కుటుంబాల నుంచి 35 మందిని ఎంపిక చేసి పంపించారు. హజ్‌హౌస్ ప్రతినిధులు నలుగురు కూడా వీరితోపాటే వెళ్తున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని హజ్‌హౌస్ నుంచి మంగళవారం రాత్రి 10 గంటలకు రెండు ప్రత్యేక బస్సుల్లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి సౌదీకి పయనమయ్యారు.
కుటుంబీలకు బస, స్థానికంగా ప్రయాణించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ బృందం సౌదీ అరేబియా చేరుకుని ఆ దేశ చట్టాల ప్రకారం ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సౌదీలోని భారత రాయబార కార్యాలయం, స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.
కుటుంబ సభ్యుల డీఎన్ఏ మృతులతో పోల్చి : ప్రమాదంలో మృతులకు డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాకే సౌదీ ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మంటల ధాటికి మృతదేహాలన్నీ గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. మృతదేహాలు ఎవరివో గుర్తించాలంటే కచ్చితంగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి వెళ్లిన కుటుంబ సభ్యుల డీఎన్ఏ సేకరించి మృతులతో పోల్చి వారెవరో గుర్తిస్తారు. ఆ తర్వాత మరణ ధ్రువపత్రాలను కుటుంబ సభ్యులకు అందిస్తారు. మృతులు అక్కడి పౌరులు కాకపోవడం రెండు దేశాల మధ్య వ్యవహారం కావడంతో అధికార ప్రక్రియ పూర్తి చేశాక అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. నాలుగు ఆసుపత్రుల్లో మృతదేహాలను భద్రపరిచారు. అన్నింటిని ఒకేచోటకు చేర్చి తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తారు.
"మా కుటుంబ సభ్యుల అంత్య క్రియలు సౌదీలోనే చేస్తాం. దీనికోసం ప్రభుత్వమే మాకు అన్ని విధాల సహకరిస్తుంది. మా కుటుంబ సభ్యులు హజ్ యాత్రకోసం వెళ్లారు. ప్రమాదవశాత్తు మరణించారు. ప్రభుత్వ సహకారంతో మేము సౌదీ వెళుతున్నాము." - మృతుల బంధువులు
ఒకే కుటుంబంలో 18 మంది మృతి : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది చెందిన విషయం తెలిసిందే. చనిపోయిన వారిలో విద్యనగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్ (65) కుటుంబంలోని 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు అంతా కలిపి 18 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో 10 మంది పిల్లలు ఉన్నారు.
నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ : విద్యానగర్‌లోని నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గోడ్ వెళ్లి వారి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల బంధువులను పరామర్శించారు.

దిన పత్రిక
తొలి సమయం
బుధవారం19 నవంబర్ 2025

# గౌతమ్‌ని పెళ్లాడటం కాజల్ తండ్రికి ఇష్టం లేదుట!

పెళ్లంటే రెండు కుటుంబాల కలయిక. ఇష్టపడేవారే కాదు..ఆ కుటుంబాలకి ఇష్టం ఉండాలి. రెండు కుటుంబాలు ఇష్టపూర్వకంగా జరిగితేనే! ఆ ధాంపత్య జీవితం కలతలు లేకుండా సాగుతుందంటారు. సాధారణంగా ప్రేమ పెళ్లిళ్ల విషయంలోనే ఈ రకమైన సమస్యలు ఉత్పన్నం అవుతుంటాయి. సెలబ్రిటీలు ఎక్కువగా ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటారు. కాజల్ అగర్వాల్-గౌతమ్ కిచ్లూ ది కూడా ప్రేమ వివాహమే అన్న సంగతి తెలిసిందే.అయితే గౌతమ్ ని పెళ్లి చేసుకోవడం అన్నది కాజల్ తండ్రికి ఎంత మాత్రం ఇష్టం లేదన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెళ్లికి తండ్రిని ఒప్పించడానికి వాళ్ల అమ్మ చాలా కష్టపడిందిట. ఈ విషయాలు తాజాగా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసింది. ఆ కథేంటో కాజల్ మాటల్లోనే..'గౌతమ్ నాకు కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమయ్యాడు. ఏడేళ్లు తనతో స్నేహం చేసాక తన వ్యక్తిత్వం బాగా నచ్చింది. కానీ ఈ విషయం గౌతమ్ కి చెప్పలేదు. అలాగే గౌతమ్ కి నేను అంటే ఇష్టం ఉన్నా? తను కూడా ఏ సందర్భంలోనూ బయటపడలేదు. మనసులో ఎంత ప్రేమ ఉన్నా అలాగే దాచుకున్నాడు. బహుశా నాలాగే తను విషయాన్ని దాచి పెట్టి ఉండొచ్చు.కానీ కరోనా ఇదర్నీ కలిపేసింది. లాక్ డౌన్ సమయంలో ఇద్దరం ఒకర్ని ఒకరు విడిచి ఉండలేకపోయాం. అప్పుడే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇంట్లో విషయం చెబితే అమ్మ వెంటనే ఒప్పుకుంది. నాన్న ఒప్పుకోలేదు. పెళ్లి చేసుకోవడానికి వీలు లేదని అడ్డు పుల్ల వేసారు. అందుకు కారణం లేకపోలేదు. ఇద్దరు వృత్తులు వేర్వేరు కావడంతోన ఆయన అడ్డు చెప్పారు.పెళ్లి తర్వాత ఏం జరుగుతుందోనని భయపడ్డారు. ఈ విషయంలో అమ్మ చాలా సహాయం చేసింది. నాన్నను నెమ్మదిగా ఒప్పించింది. అలా నన్న కొన్ని రోజులకి పెళ్లికి ఒప్పుకున్నారు. మొదట్లో భయపడ్డ నాన్న ఇప్పుడు గౌతమ్ ని కొడుకులా చూసుకుంటున్నారు. వాళ్ల బాండింగ్ చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. అంత క్లోజ్ అయిపోయారు.



# స్టైలిష్ అందాల ఆరబోత అదుర్స్



స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ ఈ మధ్య కాలంలో వరుసగా సాలిడ్ కమర్షియల్ సక్సెస్ లను దక్కించుకోలేక పోయింది. అయినా కూడా సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటో షూట్స్ వరుసగా ఈ అమ్మడి యొక్క క్రేజ్ ను పెంచుతున్నాయి అనడంలో సందేహం లేదు.సౌత్ లో ఈమె సినిమాలు వచ్చి చాలా కాలం అయ్యింది. మళ్లీ ఎంట్రీ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతాని కి హిందీ సినిమాలు మరియు సిరీస్ లతో బిజీ గా ఉంది. ఇటీవల ఓటీటీ సినిమా లతో బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అవి కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ ని దక్కించుకోలేక పోయాయి.తాజాగా ఈమె ఒక కార్యక్రమానికి హాజరు అయిన సందర్భంగా సిండ్రెల్లా డ్రెస్ లో సందడి చేసింది. పింక్ లాంగ్ గౌన్ లో రకుల్ యొక్క ఫోటోలు మరియు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. కార్యక్రమానికి హాజరు అయ్యేందుకు వెళ్తున్న సమయంలో రకుల్ డ్రెస్ ను సహాయకుడు పైకి పట్టుకోవాల్సి వచ్చింది.

సోషల్ మీడియా లో ఆ విషయమై కూడా మీమ్స్ వస్తున్నాయి. రకుల్ డ్రెస్ అలా ఎత్తి పట్టుకోవడం ఎబ్బెట్టుగా ఉందంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం సెలబ్రెటీలు అన్నప్పుడు ఇలాంటివి తప్పదు అంటూ నెటిజన్స్ కామెంట్స్. రకుల్ తెలుగు లో రీ ఎంట్రీ ఇవ్వాల ని ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# పసుపు వర్ణంలో శివానీ సూపర్ హాట్!



జీవితారాజశేఖర్ కుమార్తెగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన శివానీ సుపరిచియతమే. అద్భుతం సినిమాతో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూశేఖర్‌లాంటి చిత్రాల్లో నటించింది. అలాగే కోలీవుడ్ లోనూ అన్ బరైవూ అనే సినిమాతో లాంచ్ అయింది. ఇలా ఒకేసారి తెలుగు..తమిళ సినిమాల్లో నటించింది. అయితే ఆవేవి శివానీకి పెద్ద సక్సెస్ ని అందించలేదు. దీంతో వెబ్ సిరీస్ ల్లోకి ఎంట్రీ ఇచ్చింది.ఆహా నా పెళ్లంట అనే సిరీస్ లో నటించింది. అది గతేడాదే రిలీజ్ అయింది. మరి శివానీ తాజా అప్ డేట్ ఏంటి? అంటే విద్య వసూల అహం అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మినహా అమ్మడి చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేవి లేవు. అయితే బ్యూటీ కెరీర్ ప్రారంభమైన రెండున్నరేళ్లే అవుతుంది. మరి ఈ సమయంలో ప్రయత్నాలు ఎలా చేసింది? అన్నది తెలియదుగానీ పరిశ్రమలో ఈ వేగం సరిపోదు.పోటీ వాతావరణంలో దూసుకుపోవాలంటే? మరింత శ్రమించక తప్పదు. ఇక సోషల్ మీడియాలో శివానీ యాక్టివ్ గానే ఉంటుంది. మరీ రెగ్యులర్ గా కకపోయినా అప్పుడప్పుడు కొత్త ఫోటోలతో దర్శనమిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో మెప్పిస్తుంది. తాజాగా శివానీ కొత్త ఫోటో ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. ఇటీవలే ఆమె పుట్టిన రోజు సందర్భంగా అభిమానుల్ని ఇలా కొత్త దుస్తుల్లో పలకరించింది. ఇందులో బ్యూటీ కాస్త స్కిన్ షో చేసినట్లు కనిపిస్తోంది. బ్యాక్ లెస్ ఫోజులో దర్శనమించింది. పసుపు రంగు స్లీవ్లెస్ టాప్ మరియు లెహంగా ధరించి కనిపించింది. క్యూట్ లుక్ తో ఆకట్టుకుంది. తనలోని నేచురల్ బ్యూటీని చూపించే ప్రక్రియలో భాగంగా లైట్ మ్యాకప్‌లో కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. శివానీ అందానికి యువత ఫిదా అవుతున్నారు. ఆ బ్యూటీని తమదైన శైలిలో పొగిడేస్తున్నారు.

# ఓరి దేవుడా' ఏంటి ఈ అందం



విశ్వక్ సేన్ హీరోగా వెంకటేష్ కీలక పాత్రలో నటించిన ఓరి దేవుడా సినిమా లో మిథిలా పాల్కర్ హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన విషయం తెల్సిందే. చూడడానికి క్యూట్ గా చిన్నగా అనిపిస్తున్న ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ వైరల్ అవుతున్నాయి.ఈ అమ్మడు సినిమాలు.. సిరీస్ లు ఇంకా టీవీ షో లు చేయడం ద్వారా ఉత్తర భారతంలో మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమె కమర్షియల్ యాడ్స్ లో కూడా కనిపించడం ద్వారా చాలా మందికి సుపరిచితురాలు అయ్యింది. ఇప్పుడు ఇలా అందాల ఆరబోత చేయడం వల్ల మరింతగా ఆకట్టుకుంటుంది.ఈ అమ్మడి యొక్క క్లీవేజ్ షో మరియు నడుము అందం చూపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న మిథిలా పాల్కర్ ను తెలుగు లో మరిన్ని సినిమాల్లో చూడాలని కొందరు అనుకుంటూ ఉంటే.. స్టార్ హీరోయిన్ అయ్యే ఫీచర్స్ ఉన్నాయి అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు.2014 లో మరాఠీ షార్ట్ ఫిల్మ్ తో అందరి దృష్టిని ఆకర్షించిన మిథిలా ఆ తర్వాత హిందీ సినిమా లు మరియు సిరీస్ లతో మెప్పించింది.ఆ తర్వాత కమర్షియల్ యాడ్స్ తో అలరించింది. ఇప్పుడు తెలుగు సినిమాల్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తోంది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తే కచ్చితంగా ముందు ముందు ఈ అమ్మడి కి బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101